19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 06 జూన్ 2025



బక్రీద్ వధ స్థలాలను సందర్శించిన

# కరీంనగర్ రూరల్ ఏసీపీ, సీఐ

**కరీంనగర్ రూరల్, జూన్ 05:** కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డీలు బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల వధించే ప్రదేశాలను గురువారం సందర్శిం చారు. కరీంనగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని బొమ్మకల్ గ్రామ పరిధిలోని రజ్వీచమన్, విజయ్ నగర్ కాలనీ ప్రాంతాల్లో, సాలెహ్ నగర్, చింతకుంట ఇద్గాలను కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మైనారిటీ పెద్దలకు తగు సూచనలు జారీ చేశారు. పండుగను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



ప్రజలకు మెరుగైన

# వైద్యసేవలు అందించాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 5:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజల కు మెరుగైన వైద్యసేవలు అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. గురువారం సారంగపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ సేవలు, ఐపి సేవల రికార్డులు, ల్యాబ్ రికార్డులు, మెడికల్ ఫార్మసీలను పరిశీ లించారు. అనంతరం కలెక్టర్ నేరుగా రోగులను ఆస్పత్రిలో అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ, వైరల్ జ్వరాలకు అవసరమయ్యే మందులను అందుబా టులో ఉండేలా చూసుకోవాలని అధికా రులను ఆదేశించారు. అనంతరం ఆస్ప త్రి పరిసరాలను పరిశీలించి పిచ్చి మొక్క లను ఎప్పటికప్పుడు తొలగించి పరిస రాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మాతాశిశు సంరక్షణ అధికారి డా. ముస్కు జైపాల్రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "మా" కే నామ్ సే ఏక్ " పేడ్" లాగావో.... అమ్మ పేరుతో ఒక మొక్క

- ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది
- 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి
- కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** మా కే నామ్ సే ఏక్ పేడ్ లాగావో... అమ్మ పేరుతో ఒక మొక్క... అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ పిలుపుమేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరిట ఒక్క మొక్క నాటి , దాన్ని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని బిజెపి కర్ణాటక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్ పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేబీ నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం జిల్లా కార్యశాల జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్ధవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయక త్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిం దని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవ త్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాం లను బిజెపి శ్రేణులు అందరూ విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం , 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమా లను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయ పార్టీ ఆధ్వర్యంలో చేప ట్టాల్సిన కార్యక్ర మాల పై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె -2లో

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- పురుగు మందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలి
- ప్లాస్టిక్ వినియోగిస్తే మనకు తీవ్ర అనారోగ్యం
- పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం మానకొం దూర్ మండలం లలితాపూర్ పంచాయ తీ కార్యాలయంలో పర్యావరణ దినోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం ఆరో గ్యానికి హానికరమని.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరం ఉండాలని కోరారు. ఈ మేరకు అధికారులు గ్రామా ల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంట చేతికి వచ్చిన తర్వా త వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలన్నారు. పురుగుమందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకో వాలన్నారు. పచ్చని భూమి, స్వచ్ఛమైన గాలి, అందరికీ మంచినీరు పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమన్నారు. ప్రకృతి రక్షణకు మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. మాల్లిన్నాంగ్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడారు. మొక్కలు నాటి పరిశుభ్రత పాటిస్తున్నందుకు మేఘాలయ రాష్ట్రం లోని మాల్లిన్నాంగ్ గ్రామం ఆసియా ఖండంలోనే పరిశుభ్రమైన గ్రామంగా నిలిచిందన్నారు. మీరు కూడా ఆ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని.. పరిశు భ్రత పాటిస్తూ అభివృద్ధి చెందాలన్నారు.

జగిత్యాల అభివృద్ధికి

# రూ.70 కోట్ల నిధుల మంజూరు

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 5 :** జగిత్యాల అభివృద్ధికి రూ.70 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. గురు వారం జగిత్యా ల పట్టణంలోని 9వ వార్డులో వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం జగిత్యాల అర్బన్ మండలం లోని అంబారీపేట నగర్వన్ అర్బన్ పార్కులో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించడానికి చర్యలు చేపడుతు న్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో జగిత్యాల నియోజకవర్గంలో 18వేల ఇండ్లకు ఉచిత కరెంటు, 20 వేల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీ ట వేస్తున్నామని, జగిత్యాల మున్సిపా లిటీలో విలీనమైన ప్రాంతాలకు రూ.20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, స్పెషల్ గ్రాంట్ రూ.50కోట్ల నిధులు, రాయికల్ పట్టణానికి రూ.15 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ కౌన్సిలర్లు వోద్ది శ్రీలత రామ్మోహన్రావు. కోలగాని సత్యం, పులి రాము, క్యాదాసు నవీన్ పాల్గొన్నారు.

## డాక్టర్ గంగాసాగర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 05 :** మెట్‌పల్లి పట్టణంకి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజ్యాంగ సవరణలు రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ జాతీయ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ గంగసాగర్ ను గురువారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ గారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 5 :** పట్టణ పర్యావరణ పరిరక్షణ ప్రజలందరూ బాధ్యత గా వ్యవహరించాలని ధర్మపురి మున్సిపాలిటీ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోరండ్ల పల్లె చెరువు దగ్గర మొక్కలు నాటి గోదావరి నది తీరాన శ్రమదానం చేయడం ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వేరు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ఎలా తగ్గించడం పై సూచనలు చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ చేసి ప్లాస్టిక్ రహిత పట్టణంగా ధర్మపురి పట్టణాన్ని తీర్చినడానికి అందరి సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బాలే గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్ ,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,వార్డ్ ఆఫీసర్,అర్పిలు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 5 :** గొల్లపల్లి మండలం గోవిందు పల్లె గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బి సైదా నాయక్, డాక్టర్ జి శేషు లు రైతులకు పలు సూచనలు అందించారు. రైతులు తమ పంట పొలాల్లో యూరియా ,ఇతర రసాయన ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడడం మూలంగా రక్తంతో పాటు ఆరోగ్యం గాలి నీరు కలుషితం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కరుణ విస్తరణ అధికారి శివ లీల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో భూభారతి సమావేశం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 5 :** పాలకుర్తి మండలంలోని రానాపూర్ గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ వద్ద భూభారతి రెవెన్యూ సదస్సు పా లకుర్తి తహసీ ల్దర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమ లో గ్రామ ప్రజల యొక్క భూసమస్యల పై వినతి పత్రాలు సేకరించడం జరిగింది. ఇందులో 26 దరఖాస్తులు రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి బూడిద కుమార్ కుమ్మరి సారయ్యసర్పంచ్ బాలసాని కుమార్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సదానందం,మాజీ ఉపసర్పంచ్ కదాసి తిరుపతి,మడిపెల్లి పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్ జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఒక ఆపరేషన్ కాదు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5:** ఆపరేషన్ సిందూర్ అనే పేరుకు ఉన్న అర్థం అత్యంత భావోద్వేగపూరితమైన దని, ఈ పేరును ఎంపిక చేయడంలో భారత ప్రభుత్వం చూపిన సామాజిక స్పర్శ, మానవీయ దృక్పథం, న్యాయం పట్ల ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తా యని , అందుకే ఆపరేషన్ సింధూరం ఒక ఆపరేషన్ కాదని, ఒక భావోద్వే గానికి రూపం , బాధితుల పట్ల బాధ్యత కు సంకేతం లాంటిదని అంతర్జాతీయ వ్యవహారాల , టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి అన్నారు. ప్రజ్ఞాభారతి, వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ (సీజ్ ఫైర్) అంశంపై కరీంనగర్లోని వైశ్య భవన్లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరు వెనుక ఉన్న గాఢమైన భావన ను ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. 'సిందూర్' అంటే భారత సాంప్రదాయంలో ఒక మహిళ భర్త బతికివున్న ప్రతీక కు నిదర్శనం లాంటిదని, . అది ఆమె గౌరవానికి, భద్రతకు, భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగావ్యవహరించబడుతుందన్నారు. పహల్గామ్ లో ఉగ్రవాదులు కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకుని 26 మందిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం వలన, అనేక మంది స్త్రీలు ఒక్కసారిగా వితంతువులయి , సింధూరంలోల్పోయినవారయ్యారన్నారు. ఈ విషాదంలో మహిళలకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ అనే పేరు ఎంపిక చేశారని తెలిపారు. ఇది కేవలం సైనిక ప్రతీకార చర్యకే కాదు, ఒక సాంఘిక న్యాయం కోసం భారత సైన్యం చేసిన పయత్నానికి గుర్తు లాంటిదన్నారు. దీనివల్ల దేశం మొత్తానికి, ముఖ్యంగా బాధిత మహిళలకు , ఒక భద్రతా భరోసా ఇచ్చే ప్రయత్నం జరిగిందన్నారు. భారత సైన్యం బాధితులను మరచిపో కుండా వారికోసం నిలబడుతున్న తీరును చూసి దేశం మొత్తం గర్వపడుతుంద న్నారు. భారతదేశ - పాక్ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ముఖ్యంగా మన ఆయుధ సంపత్తి అందరినీఅబ్బురపరి చాయన్నారు. పాకిస్తాన్లో ఉన్న తీవ్రవాద స్థావరాలన్నీ కచ్చితత్వంతో నేలమట్టం చేసిన ఘనత ఇండియన్ ఆర్మీకి దక్కు తుందన్నారు. అందుకే దేశంలో అందరి నోటా "సెల్యూట్ టు ఇండియన్ ఆర్మీ " అని ఒకే మాట వినిపించిందన్నారు. అమెరికా ఆఫ్గనిస్తాన్ పై దశాబ్దాలు యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేక పోయిందని, రష్యా ఉక్రెయిన్ పై మూడు సంవత్సరాలుగా యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేక పోయిందన్నారు. టర్కీ, చైనా లాంటి దేశాలు దొంగ చాటుగా పాకిస్తాన్కు అన్ని విధాలా సహకరించిన భారత్ ఆపరేషన్ సింధూర్ తో కేవలం 25 నిమిషాల ట్రయల్ వార్ మాత్రం చూపించి పాకిస్తాన్నీ అష్టదిగ్బంధనం చేసి కంట్రోల్లోకి తెచ్చి, కాలభైరానికి వచ్చేటట్లు చేసిందన్నారు. యుద్ధంలో ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారతదేశ త్రివిధ దళాలకు అశేష పనితీరుపై సర్వత్ర అభినందనలు , విజయ నీరాజనాలు వెల్లువత్తాయ అన్నారు. సీజ్ ఫైర్ విషయంలో భారతదేశం వ్యూహాత్మకంగా వ్యవహరించిందన్నారు. రాజు అంటే శత్రువులను చంపడమే కాదు తన దేశాన్ని ఎలా రక్షించుకోవాలన్నా రాజనీతి తెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. సంవత్సరాలు యుద్ధం చేసి తన దేశ ఆర్థిక వ్యవస్థను మానసిక స్థితిని దిగజార్చకుండా, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో గెలుపును అందుకోగలిగే బుద్ధి కుశలత ఉండాలని తెలిపారు. అలాంటి దిశలోనే భారత ప్రభుత్వం నడిచిందన్నారు.

# రైతుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5:** భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన భూమి దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం మానకొండూరు మండలం చెంజర్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు తెలుసుకున్నారు. రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే భూభారతి చట్టము తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఒక రైతు తన భూ సమస్య గురించి చెప్పుకోగా.. ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## "మా" కే నామ్ సే ఏక్ " పేడ్" లగావో

**మొదటి పేజీ తరువాయి...** శోభ , మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు , గుర్రాల వెంకట్ రెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి , వైద రామానుజం , దండు కొమరయ్య, పుప్పాల రఘు, దూలం కళ్యాణ్, ఆడిచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ :** జూన్ 5. పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యశాఖ అధికారి డి ఐ ఈ ఓ కార్యాలయంలోని ఖాళీ కుర్చీకి వినతి పత్రం జార్జిరెడ్డి పి డి ఎస్ యు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని, నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జార్జిరెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం, ఆఫీస్ లోని ఇతర అధికారులు ఎవరు బాధ్యతాయుతంగా లేకపోవడంతో ఖాళీ కుర్చీకి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు నరేష్ రత్న, కార్యదర్శి శివ లు మాట్లాడుతూ తెలంగాణలో విద్యా ప్రారంభం ఐనా కానీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నూతన విద్యా సంవత్సరంలో అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయిలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రాగు నీరు కోసం మినరల్ వాటర్ వసతి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు. సైన్స్ కోర్సు విద్యార్థులు అవసరాలకు తగిన విధంగా ప్రాక్టికల్స్ కోసం కెమికల్స్ ను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని అన్నారు.

# పర్యవేక్షణ లోపం...రైతులకు శాపం...?

**-డ్రైనేజీని తలపిస్తోన్న గంగనాల కాలువ**
**గంగనాల ఆయకట్టు**
**-రైతులకు తప్పని సాగునీటి తిప్పలు**
**-ఆయకట్టు క్రింద 4 వేల ఎకరాలకు సాగు నీరు**
**-కాలువ శుభ్రం చేస్తేనే 9 గ్రామలకు సాగునీరు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (05) :** నిత్యం జలకళ తో ఉండే గంగనాల కు గడ్డుకాలం తప్పెట్టు లేదు.మెదటీ గలమ చెక్కల గండి ద్వసం అయ్యి నిరు దిగువకు పోయే పరిస్థితి నెలకొంది.పట్టించుకోని మరమ్మతులు,కాలువ శుభ్రం చేయ్యక పోతే చేపట్టకపోతే 9 గ్రామలలోని గంగనాల అయకట్టు 4 వేల ఎకరాల సాగు కష్టా కాలమే అయ్యేట్టు ఉంది. కాలువలో పెరిగిన తుంగ,తదితర చెట్లు,మట్టితో కాలువ అధ్వనంగా మారి డ్రెనేజీని తలపిస్తుంది.సంబందిత శాఖ అదికారుల పర్యవేక్షణ లోపం రైతుల పాలిటీ శాపంగా మారిదని అయకట్టు రైతులు వాపోతున్నారు.గోదావరి జలాలతో బీడు భూములను సస్య శ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం 1959 లో జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారు లోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు, 2.5 మీటర్ల ఎత్తుతో అడ్డుగోడ (మత్తడి)ని నిర్మించారు.ఇబ్రహింపట్నం, మల్లాపూర్ మండలాల్లోని ఆరుగ్రామాలకు చెందిన దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ నీటిపారుదల పథకానికి రూపకల్పన చేశారు. నిరంతరం నిండుకుండలా తొణికిస లాడుతూ ఆయ కట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి ఈ ప్రాజెక్టు ప్రసిద్ధిగాంచింది. అయితే మూడు, నాలుగేండ్లుగా వర్షపాతం ఎక్కువ గా నీరు వచ్చిన స్టోరెజీ లేక పోవటం తో దిగువకు నిరు పొయి గోదావరీ నదిలోకీ చేరుతుంది. ఇటీవల భారీ వర్షాలు కురువడం, గోదావరి ఉధృత ప్రవాహంతో వరదనీటి చేరికతో నిండు కుండను తలపించిన ఖరీఫ్ ,రభిలో మంచి పంటలు పండగా రైతులు అనదోత్సవంలో మునిగారు. గంగనాల అయాకట్టు ప్రదాన తుం చక్కలగండి పగుళ్ల తెలి తలుపు లు తుప్పు పట్టాయి. దింతో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో 17 సంఘం లకు చెందిన సభ్యులు తలపులు వద్ద ఇసక బస్తాలు వేసి పంటలు పండిచు కున్నారు.పలు చోట్ల గ్రామస్తులు మరమ్మతులు చేయించారు. గతంలో రైతులు ఎగువన ఉన్న మైసమ్మ ముల, తునికీ దోరం వద్ద రాతిగోడ, గడ్డీ తో గంగనాల ప్రాజెక్ట్ కు నిరు తెచ్చె పనిలో శ్రమదానం చేశారు. గంగనాలప్రాజెక్ట్ తలుపు తుప్పు పట్టి పైకి లేవలేని స్థితిలో ఉడటం,సంబధిత నిటి పారుదల అధికారులు పర్యవేక్షణ లేక పోవటం ఓ వైపు రైతుల పాలిట శాపం గా మారింది. జగిత్యాల జిల్లా ములరాంపుర్-నిర్మల్ జిల్లా పోన్ కల్ గ్రామ శివారు లో నిర్మించిన సదరు మాటు బ్యారేజీ నిర్మణ కాంట్రాక్టు దారులు గంగనాల మాటుకాలువకు వచ్చే పాయలో రాల్లు చదును చేయటం తో అయకట్టు క్రిందఉన్న ఇబ్రహిం పట్నం మండలం లోనీ వేములకుర్తి, యామపుర్, ఫకిర్ కోండపుర్,మల్లపుర్ మండలం లోనీ నడికుట,మెగిలిపెట్, ఓబులపుర్,సంగెం శ్రీరాం పుర్, దామరాస్ పెళ్ళి,వాల్గోండ అయకట్టుకు నిరు అందటం కష్టంగా మారీంది రైతులు విడుతల వారిగా గంగనాలకు నిరుతెచ్చె యత్నం చేయక తప్పటం లేదు.కాలువ దాదాపు నాలుగు కిలో మీటర్లు చదును చేస్తె తప్పు ఖరిఫ్ లో దిగువకు నిరు పోయె పరిస్థితి లేదు. సంబదిత శాఖ అధికారులు ,ప్రజాప్రతి నిధులు స్పందించి అయకట్టు కాలువ మరమ్మతులు చేసి రైతుల ఇక్కట్లు తిర్చాలని అయకట్టు రైతులు కోరుతున్నారు.

**కాలువ మరమ్మతులు చేయ్యలి గుజ్జే గంగాధర్ మాజీ విడిసి చైర్మన్ (వేములకుర్తి)**

గంగనాల అయకట్టు క్రింద అదిక సంఖ్య రైతుల పొలాలు ఉన్నాయి. చెక్కల గండి వద్ద తుం ద్వంసమైంది, నిరు వచ్చె కాలువ డ్రెనేజీలా మారి తుంగ,మట్టి తదితర చెట్లతో నిండి గలుమకు నిరు వచ్చే పరిస్థితి లేదు సంబదిత నిటిపారుదల శాఖ అదికారులు వర్షలు రాకముందే మరమ్మతులు చెప్పట్టాలి.

**గంగనాల అయకట్టు కు అదికారుల పర్యవేక్షణ కరువైంది అరె రమేష్ బిజెపి సినియర్ నాయకులు (వేములకుర్తి)**

గంగనాల అయకట్టు క్రింద ఇబ్రహింపట్నం,మల్లపుర్ మండలాలలో ని 9.గ్రామలకు సాగునిరు పోతుంది కాలువను ఎప్పటికప్పుడు పరిశీలించ వలసిన అదికారుల పర్యవేక్షణ లోపం తోనే కాలువ అందకారం గా మారింది. రైతులు ఖరిఫ్ పనులు ప్రారంభించక ముందే అదికారులు స్పందించాలి.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**-సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 05 :** పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలు అందరి పైన ఉందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్బంగా మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, రోజు రోజుకి మారుతున్న జీవన విధానాలు, యాంత్రికరణ వలన పర్యావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా అలవాటు చేసుకోవాలని అన్నారు. భవిష్యత్తు తరాల్ని దృష్టిలో పెట్టుకుని మనం అందరం ప్రకృతిని మరియు పర్యావరణాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ మరియు జిల్లా అటవీ అధికారి యం. రవి ప్రసాద్ ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పలు సూచనలు చేసారు. అంతకుముందు అటవీ అధికారులు ఏర్పాటు చేసిన మొక్కల్ని సీనియర్ మరియు జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయవాదులు నాటారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, లోక్ అదాలత్ మెంబర్లు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, న్యాయవాదులు మన్నె గంగాధర్, గురిజెల గోపి, రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కుమరం శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, ఏలేటి రామ్ రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, కాజీపేట స్రవంతి, ఆకుల మానస, అటవీ అధికారులు అరుణ్ కుమార్, సురేష్ కుమార్, చైతన్య శ్రీ, ప్రదీప్, సాయిరాం, సత్తర్, మధు తదితరులు ఉన్నారు.

# ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా మాసుల ప్రవీణ్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 05 :** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి గౌరవ అధ్యక్షులుగా మాసుల ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ పాల్గొన్నారు.

## ఎస్వీ లాడ్జిని ప్రారంభించిన జువ్వాడి నర్సింగ్‌రావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 05 :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీ లాడ్జి ని గురువారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా విచ్చేసిన జువ్వాడి నర్సింగరావు ని ఎస్వీ లాడ్జి నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు.

## సాయిబాబా గుడిలో అన్నదానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 05 :** మెట్పల్లి పట్టణం సాయిబాబా గుడిలో ఈరోజు రాష్ట్ర వంజరి సంఘం జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మల శంకర్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బొమ్మల శంకర్ మాట్లాడుతూ మా అందరిని ఆశీర్వదించగలరని కోరారు ఈ కార్యక్రమంలో నాగభూషణం ,నర్సింగరావు , పవన్ , లక్ష్మీపతి శ్రీనివాసరావు నారాయణ మరియు ఎంపిటిసి వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యులు బొల్లం రాజు పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 05 :** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి సభ్యులు బొల్లం రాజు పుట్టినరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 5 :** మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన బోదాసు నళిని (21) అనే మహిళ అదృశ్యమైనట్లు మెట్పల్లి ఎస్ఐ పి.కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బోదాసు నళిని బుధవారం దిమ్మతుర్తి గ్రామానికి వెళ్లిందని, అక్కడి నుండి ఖానాపూర్ బస్సు ఎక్కి తిరిగి ఇంటికి చేరకపోవడంతో కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత


**-నెరవేరుతున్న పేదవారి సొంతింటి కల**
**-అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. కోమిరెడ్డి విజేయ్ ఆజాద్**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 05 :** పట్టణ 8.9.10.20. వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. కోమిరెడ్డి విజేయ్ ఆజాద్ పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొజెటింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్స రాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగు తుందన్నారు అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుం దన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుతోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షున్ని కలిసిన రాష్ట్ర ఎమ్మెల్యేలు

**-మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని వినతి**





**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 5 :** ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కార్యదర్శి కెసి వేణుగోపాల్ ను గురువారం ఢిల్లీలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50లక్షలకు పైగా జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ విషయమై ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కార్యదర్శి కెసి వేణుగోపాల్ లు సానుకూలంగా స్పందించినట్లు విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మందుల సామెల్,డా.కవ్వంపెల్లి సత్యనారాయణ,కాలే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 5 :** జగిత్యాల పట్టణంలోని హమీదియా మసీదులో నిర్వహిస్తున్న మక్తబాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రోత్సహక బహుమతుల అందించారు. ముహమ్మద్ అర్షద్, ఆయేషా సిద్ధికా అనే విద్యార్థులు ఖురాన్ పూర్తి చేయగా వారితో పాటు, 50 మంది విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్ రెహమాన్ హుస్సామి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పిల్లలను విద్యతో అనుసంధానించడం తప్పనిసరి అవసరమని, తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను మసీదు, పాఠశాల మరియు ఖురాన్‌తో అనుసంధానించడం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హమీదియా మసీదు ఇమామ్ మౌలానా షేక్ ఖలీల్ అహ్మద్ ఖాస్మి, అధ్యక్షుడు అహ్మద్ బాషా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 5 :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య విద్యార్థుల కు అందుతుందని మండల విద్యాధికారిణి సీతాలక్ష్మి తెలిపారు. గురువారం పట్టణం లోని మండల విద్యా వనరుల కేంద్రంలో మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించిన బురుగుపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని బోడుక మిధున ను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకం అందించారు.ఈ సందర్భంగా సీతా లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధి జరిగి నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులు బడి బాట కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూరుగు పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురస్తుల రాజయ్య,వనిత, రాజ్ కుమార్,శ్రీనివాస్, శోభ, సత్యనారాయణ, మల్లేష్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి

**-మరొకరికి తీవ్ర గాయాలు**





**చురకలు విలేకరి, మల్లాపూర్,జూన్ 5 :** మండలంలోని రాఘవపేట్ గ్రామానికి చెందిన చెదలి ప్రవీణ్(30) అనే యువకుడు తన ట్రాక్టర్ తో వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడగ అక్కడికక్కడే ప్రవీణ్ మృతి చెందారు. ఈ క్రమంలో ప్రవీణ్ వెంట ఉన్న తన కుమారుడికి తీవ్ర గాయలవగా స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 5 :** బీజేపీ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు గాజు భాస్కర్, మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పట్టణ,మండల అధ్యక్షులు మాట్లాడుతూ మన చుట్టూ వున్న పర్యావరణం పరిరక్షించడంతో పాటు వాతావరణం రక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలని కాలుష్యం నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు. బెజ్జరపు లవన్ కుమార్,తీర్మందస్ సత్యనారాయ, ఒగెటి అంజన్న,పులిశెట్టి మహేష్,గడ్డం శంకర్,మైదం మల్లెశం,కామేర ప్రభాకర్,శ్యామ్ రావు నాగులు, కాశెట్టి హరీష్, ఠాకూర్ రాకేష్ కలకోట రాజు, రాయిలా రవికుమార్,ముత్తినేని శ్రీనివాస్, పుప్పాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 5 :** మెట్ పల్లి పట్టణంలోని పలు వార్డులకు చెందిన లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ ప్రతాలను గురువారం టిపిసిసి జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులతో కలసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బెట్టి లింగం, నాయకులు దుర్గం శేఖర్, పూదరి నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాసేపట్లో పెళ్లి.. అంతలోనే రోడ్డు ప్రమాదం..

**-మృత్యువుతో పోరాడుతున్న వరుడు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 5 :** జగిత్యాల జిల్లాలోని కొండగట్టు వద్ద గురువారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పెళ్లి కుమారునికి తీవ్ర గాయాలు కావడంతో పెళ్లి నిలిచిపోయింది. పెళ్లి బృందం కారును మామిడి లోడుతో వెళుతున్న డీ సీ ఏం వ్యాను వరుడుతో వెళుతున్న కుటుంబ సభ్యుల కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో పెళ్లి కుమారుడు మహేష్ తీవ్ర గాయాలు కాగా, మరో ఆరుగురికి తీవ్ర గాయాలైయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో (3) ఏళ్ళ చిన్నారి రుద్ర మృత్యువాత పడింది. సమాచారం అందుకున్న హైవే పోలీసులు తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను జగిత్యాల జిల్లా కేంద్ర జనరల్ ఆసుపత్రికి తరలించారు. కాగా పెళ్లి కుమారుడికి ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో గురువారం జరగాల్సిన వివాహ వేడుక పెళ్లి పీటల వరకు వచ్చి నిలిచిపోయింది. మహారాష్ట్రలో స్థిరపడిన వరుడి కుటుంబం బుధవారం రాత్రి మహారాష్ట్రలోని నాందేడ్ నుండి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు బయలుదేరినట్లు తెలిసింది.

# ఘనంగా మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్ల పంపిణీ**
**-హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మంచి ర్యాల చౌరస్తాలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా, ఉస్మానియా ఉద్యమ కెరటంగా, మచ్చలేని మనిషిగా పేరు తెచ్చుకున్న మేడిపల్లి సత్యం గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే చొప్పదండి నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అక్కడి ప్రజలు నీరాజనం పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య ఎస్సీ సెల్ కన్వీనర్లు జీడి రమేష్, జుంజుపల్లి వివేక్ కాంగ్రెస్ నాయకులు కాడె శంకర్, దండి రవీందర్, కుర్రపోచయ్య, కిమ్ ఫహాద్, ధన్న సింగ్, మేడి అంజయ్య, తంగేళ్ల కిరణ్, వెన్నం రజిత రెడ్డి, మేకల నరసయ్య,తీట్ల ఈశ్వరి,ఆమీర్, పెద్దిగారి తిరుపతి, గడమండ్ల శ్రీనివాస్, ములకల కవిత యోనా తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ ఇబ్రాహీం.. ఇస్మాయిల్
# అలైహివ సలాంలా స్మృతి చిహ్నమే బక్రీద్



**(ఈనెల 7న ఈదుల్ అజ్హా బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక వ్యాసం)**

ఎన్నో అందాలు, అద్భుతాలతో సుందర స్వరూపంతో కళకళలాడే ఈ ప్రపంచం నిజానికి పరీక్షాస్థలం. మానవ సమాజ సాఫల్యం కోసం పనిచేసే వారికి, గళమెత్తే వారికి ఇక్కడ అడుగడుగునా పరీక్షలు ఎదురైనా, ఎన్ని కష్టాల పర్వతాలు విరుచుకుపడినా, అదరక,బెదరక చెక్కుచెదరని మనో నిబ్బరంతో ఇసుమంతైనా సడలని ఆత్మ విశ్వాసంతో మొక్కవోని ధైర్యస్థయిర్యాలతో ఏటికి ఎదురీదుతూ ముందుకు సాగిన వారే విజయకేతనాన్ని ఎగుర వేయగలరని మానవ చరిత్ర సాక్ష్యం పలుకుతుంది. మానవ ఇతిహాసంలో కనీవినీ ఎరుగని ఇలాంటి ఓ పరీక్ష సంఘటన దాదాపు ఐదువేల ఏండ్ల క్రితం సంభవించింది. మానవ చరిత్రలో ఎవరు ఎదుర్కొనటువంటి పరీక్షను హాజ్రత్ ఇబ్రహీం అలైహివసలాం ఎదుర్కొన్నారు. కన్నతండ్రి ఆయన్ని ఇంట్లోంచి గెంటేశాడు. ఊరివాళ్ళు తరిమేశారు. చివరికి పాలకులు కూడా అగ్నిపరీక్ష పెట్టి దేశ బహిష్కరణ చేశారు. ఇంతకూ ఇబ్రహీం చేసిన నేరమేమిటి తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న దురాచారాలను ఎదిరించాడు. అన్యాయాలను ప్రశ్నించాడు. అక్రమాలకు ఎదురుతిరిగాడు. బహు దైవారాధన,విగ్రహారాధన పాపమని చాటాడు. బలహీనవర్గాల గుండె గొంతుకగా మారాడు. అంటరానితనం సామాజిక నేరమన్నాడు. పుట్టుకతో ఎవరూ ఉన్నతులు, నీచులు కారని మానవులంతా సమానమేనని ప్రకటించాడు. పాలకుల అణిచివేత, పక్షపాతం,అధికార దర్పాన్ని నిర్భయంగా ప్రశ్నించాడు. కుల మతాలు, ప్రాంతీయ అసమానతలు, భాషా భేదాలు, లింగభేదాలు, రంగు రూపు లాంటి సమస్త వ్యత్యాసాలకు అతీతంగా మానవులందరికీ సమాన న్యాయం కావాలని నినదించాడు. వీటన్నింటికి ఇబ్రహీం కన్నతండ్రి అజర్ సహించలేకపోయాడు. సమాజం హర్షించలేక పోయింది. పాలకులు జీర్ణించుకోలేకపోయారు. ఎంతమంది ఎన్ని కష్టాలు పెట్టినా అల్లాపై భారంవేసి స్థిరచిత్తంతో ముందుకు సాగారు. ఈ కష్టాల కడగండ్లన్ని ఇబ్రహీం వజ్ర సంకల్పం ముందు వెలవెలబోయాయి. ఏ పరీక్ష అయినా ఆయనను సన్మార్గం నుంచి ఇసుమంతైనా కదిలించలేక పోయింది. మానవత్వాన్ని, దేవుని ఏకత్వాన్ని ప్రచారం చేస్తూ దేశదిమ్మరిగా కాలం గడుపుతూ సంకల్పించిన కార్యాన్ని హజ్రత్ ఇబ్రహీం సాధించారు. దైవ పరీక్షల్లో నెగ్గిన ప్రియ ప్రవక్తలు తర్వాత ఇబ్రహీంకు మరో పరీక్ష ఎదురైంది. ఈసారి మానవుల నుంచి, పాలకుల నుంచి కాదు. మానవుల యావత్తు ప్రకృతి సృష్టికర్త, పాలకులకె పాలకుడైన సర్వాధికారి విశ్వ ప్రభువు అల్లాహ్ నుంచి, తొలి పరీక్షలో భార్య, కొడుకు ఇస్మాయిల్ అలైసలాంను ఎలాంటి జన సంచారం లేని, నిర్జన ఎడారిలో వదిలేసి రమ్మని ఆదేశించాడు. అల్లాహ్ దైవాదేశ పాలనలో ప్రభువు ఆదేశాన్ని శిరసావహించి అలాంటి ఎడారి ప్రదేశంలో వదిలేసి వెళ్లారు. ఇబ్రహీం కనీసం గొంతు తడుపుకుందామంటే చుక్కనీరు దొరకని స్థితిలో, వారి సహన స్థైర్యాలకు దైవంపై అచంచల విశ్వాసానికి ప్రసన్నుడైన దైవం వారి ఆకలి దప్పులను సమానంగా తీర్చగల ఒక చెలిమెను ప్రత్యక్షపర్చాడు. నేడు యావత్తు ప్రపంచ ముస్లింలు తీర్థ జలంగా సేవిస్తున్న ఊటబావి నీటి పేరే 'జమ్- జమ్'. మానవజాతి ఇతిహాసం కనివిని ఎరుగని పరీక్ష. విశ్వాస పరాకాష్టకు అనుపమాన సంకేతం. ఈసారి కన్న కొడుకు దైవమార్గంలో త్యాగం చెయ్యామని అల్లాహ్ హజ్రత్ ఇబ్రహీంను ఆదేశిస్తాడు. ఈ దైవాజ్ఞకు హజ్రత్ ఇబ్రహీం సంతోషంగా తలదాల్చాడు. క్షణమాత్రం కూడా ఆలస్యం చేయకుండా తనకు 90 ఏళ్ల వయసులో కలిగిన ప్రియ కొడుకు ఇస్మాయిల్ మెడపై కత్తి పెట్టేశారు. ఇబ్రహీం దీంతో సమస్త కారుణ్యకడలి పొంగిపోయింది. తన ప్రియదాసుడు హజ్రత్ ఇబ్రహీం పట్ల ప్రసన్నత పతాకస్థాయిలో ప్రచురించింది. అప్పుడు విశ్వకారుణ్య మూర్తి అల్లాహ్ ఇలా అన్నారు.. నువ్వు స్వప్నంలో లీలామాత్రంగా చూసిన నా సూచనను నిజం చేసి చూపించావు. నీవు, నీ తనయుడు నా ఆజ్ఞపాలన కోసం మానసికంగా సిద్ధమైన క్షణంలోనే నేను మీతో ప్రసన్నుడయ్యాను. నా ఈ పరీక్షలో మీరిద్దరూ ఘనమైన ఉత్తీర్ణులయ్యారు. భౌతిక కార్యంగా మిగిలిపోయిన బలితతంగంతో నాకేమాత్రం నిమిత్తం లేదు. ఇప్పుడు మీ విశ్వాసం పరిపూర్ణతను సంతరించుకొని, నా ప్రతి ఆదేశ పాలనలో అది నిరూపితమైంది. ఈ శుభ సందర్భంగా మీ త్యాగనిరతికి చిహ్నంగా, గుర్తింపుగా స్వర్గం (జన్నత్) నుంచి పొట్టేలును పంపిస్తున్నాను అని పలికింది. అప్పుడు ఇస్మాయిల్ స్థానం లో స్వర్గ పొట్టేలు జిబాహ్ ఖుర్బానీ చేశారు ఇబ్రహీం అలైసలాం. ఈతండ్రి కొడుకులైన ఇబ్రహీం, ఇస్మాయిల్ అలై సలాంల దైవ త్యాగస్మరనే, త్యాగనిరతికి ప్రతీకగానే ప్రపంచవ్యాప్తంగా జిల్హజ్ మాసంలో 10వ తేదీన యావత్తు ముస్లింలు ఈదుల్- అజ్హ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఆ రోజే పవిత్ర మక్కా నగరంలో హజ్ ఆరాధన జరుగుతుంది. ప్రపంచ ముస్లింలు మక్కాలోని కాబా గృహం చుట్టూ తవాఫ్ (ప్రదిక్షణలు) చేస్తూ అల్లహ్ ప్రార్థనలు చేస్తూ వేడుకుంటూ,మంచి జీవన ఫలాలను అందించి,సన్మార్గంలో నడిపించాలని వేడుకుంటాడు.

**-ముఫ్తి మహమ్మద్ ఘియాస్**
**మొహియుద్దీన్ (ఎం.ఎ..ఎంఫిల్)**
**ప్రిన్సిపాల్ మదర్సా అరబియా**
**హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్.**
**అధ్యక్షులు మజ్లిస్ తహాఫుజ్ ఖత్మె**
**నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్.**

# మైనార్టీల విదేశీ విద్య దరఖాస్తుకు తేదీ 30 గడువు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 5 :**

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు సీఎం విదేశీ విద్యా పథకం కింద మైనార్టీ విద్యార్థులు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్ యాస్మీన్‌బాషా,ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ -వైస్ ప్రెసిడెంట్ - జమాత్ ఇ ఇస్లామీ హింద్, టెమ్రీస్ కౌన్సిలర్ - తెలిపారు. అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ దేశాల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సులు చదవాలనుకున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి ఉపకారవేతనం కింద రూ.20లక్షలు, ప్రయాణ టికెట్ అందిస్తామన్నారు.

## పేదల పెళ్లికి పెద్దన్నగా పదివేల కట్నం




**చురకలు ప్రతినిధి కమాన్ జూన్ 5 :** పేదల పెండ్లికి పెద్దనగా మారిమంచి మనసున్న మహారాజు మాజీ సర్పంచ్ రాజు నాయక్ పేదల పెండ్లికి పదివేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం భామల నాయక్ తండాలో బాదావత్ గంగమ్మ కీర్తిశేషులు రాములు మూడవ కుమార్తె అంజలి వెడ్స్ పవన్ వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి 10,000/- వేల ఆర్థిక సాయంచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు లక్ష్మీ రాజు నాయక్ పెళ్లికూతురు తల్లి& రాజేశ్వరి& అంజి& తండా పెద్దమనిషిమంజినాయక్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కన్నుల పండుగ భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి, పోచమ్మ తల్లి ప్రతిష్టాపన



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 05 :** వీణవంక మండల పరిధిలోని బొంతుపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి గ్రామదేవతల, పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఉత్సవాలలో భాగంగా గురువారం గ్రామ దేవతలను ప్రతిష్టాపన వేదమంత్రోత్సవాల మధ్య జరిగింది. అలాగే పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కనుల పండుగగా జరుపుకున్నారు. గ్రామ దేవతల ప్రతిష్టాపనతో గ్రామం ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. గ్రామ ప్రజల అందరి సహకారంతో జరుపుకోవడం ఈ కార్యక్రమంలో జున్నుతుల జనార్దన్ రెడ్డి,గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**గ్రామ దేవత ప్రతిష్టాపన లో పాల్గొన్న ప్రణబ్ బాబు**

గ్రామదేవతల ప్రతిష్టాపన లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ బాబు వారికి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. గ్రామ దేవతల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ర్యాలీ




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని స్వదేశీ జాగరన్ మంచ్ , వాకర్స్ ఆధ్వర్యంలో గురువారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్లో పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా వచ్చే వివిధ రకాల వ్యాధులు మానవ మనగడకే ప్రమాదకరమని, అలాగే చెట్లను నాటిపచ్చదనాన్ని పెంపొందించుకుంటే పర్యావరణాన్ని కాపాడవచ్చని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా స్టేడియం లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిపి హరీష్ బాబు,వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడిపాటి రమణారెడ్డి, అన్నమనేని సుధాకర్ రావు ,డాక్టర్ అమర్నాథ్ పెంచాల కిషన్ రావు, హార్ట్ ఫీట్ వాకర అసోసియేషన్ ప్రవీణ్ ,యోగా కోచ్ కిష్టయ్య, శ్రీరామ మహర్షి ,యోగ గురువు కుమార్ మహర్షి , పెద్ద సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**-రాష్ట్ర మంత్రులకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ వినతి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 05 :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు 50 వేల మందికి పైగా ఉన్న న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ న్యాయవాదుల బృందం వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు గురువారం సాయంత్రం జరగనున్న తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యలను ప్రస్తావించాలని కోరడం జరిగింది. ఈ మేరకు 50 వేలమందిపైగా న్యాయ వాదుల మరియు వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పేర్కొన్న 10 లక్షల వరకు హెల్త్ కార్డులు వెంటనే పునరుద్ధరణ చేయాలని, అదేవిధంగా జూనియర్ న్యాయవాదులకు 5వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని,అలాగే నోటరి నోటిఫికేషన్ విడుదల చేయాలని, న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న హైకోర్టు ప్రాంగణంలో దివ్యాంగులైన న్యాయ వాదులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, దివ్యాంగుల చట్టం 2016 మేరకు హైకోర్టు ప్రాంగణంలో తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, వివిధ న్యాయవాదుల సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని ఆ వినతిపత్రం లో కోరారు.ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనై జేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి పొన్నం రవీందర్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇనుముల సత్యనారాయణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆలె నర్సింహా,హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆంటోనీ రెడ్డి , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోరండ్లలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్...

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 05 :** జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ లోహియా ఎడిబిలయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తిమ్మా పూర్ మండలం పోరండ్ల గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించి ఆయిల్ ఫామ్ మొక్కలు ప్లాంటేషన్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... వరి పంటకు ప్రత్యామ్నాయంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని సూచించారు.ఒక టన్ను పామ్ ఆయిల్ గెలల ధర రూ.. 20,058/- ఉందని ఒక ఎకరానికి 10 టన్నుల దిగుబడి వస్తుందని సంవత్స రానికి లక్షకు పైగా ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి రైతు వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో మానకొండూరు ఉద్యానవనాధికారి బి రవళి, లోహియా ఎడిబిల్ ఆయిల్స్ మేనేజర్ కే. విజయ భరత్, ఏఈఓ పూర్ణచందర్, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఆయిల్ పామ్ రైతులు చీటీ



రాజేశ్వరరావు, విజయకుమార్, గడ్డం సంతోష్ రెడ్డి, సింగిరెడ్డి నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 05 :** త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు చోటు కల్పించాలని మాదిగ సమాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఎమ్మెల్యేలు మందుల సామెల్ (తుంగతుర్తి),అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి),తోట లక్ష్మీకాంతరావు (జుక్కల్ ),కాలె .యాదయ్య(చేవెళ్ల) ఢిల్లీ లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను విడివిడి గా కలిసి వినతిపత్రాలు సమర్పించారు.



రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు స్థానాల్లో భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు చేపట్టారని, ఈ మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారమే కాకుండా సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మాదిగలు 33 లక్షల మంది ఉన్నారని,తాజా లెక్కల ప్రకారం ఆసంఖ్య రెట్టింపైన విషయా న్ని వారు గుర్తు చేశారు. ఈ లెక్కన మాదిగలకుమంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు.మంత్రివర్గ విస్తరణలో తమకు న్యాయం జరుగు తుందని మాదిగలు ఆశలు పెట్టుకు న్నారని,వారి ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించేలా చూడాలని వారు కోరారు. మాకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరుతుందని,30 సంవత్స రాలుగా నానుతూ వచ్చిన ఎస్సీ వర్గీకరణ సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘంతోపాటు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ అధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుచేసి వేగంగా న్యాయంచేశారని, అలాగే మంత్రివర్గ విస్తరణలోనూ మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.

# ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణ కానుక

**-నెరెళ్ళ వారి 73వ కళ్యాణ కానుక అందచేత**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్



నెరెళ్ళ హేమలత - దేవేంధర్ లు అంద చేస్తున్న తమ ఉరి అడ్డబిడ్డ నెరెళ్ళ వారి కళ్యాణ కానుక ను చొప్పరి నర్సిములు- తార కూతురు రష్మిత- రంజిత్ ల వివాహనికీ రుపాయలు 5వేల16/- చెక్కును దంపతులకు అందచేశారు. ఇప్పటికీ 73 వ కళ్యణ కానుకను అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేంధర్, బోడ రాములు, రాజేషుని మురళి, కొమ్మడి వేణి రాజయ్య, గోపు నారాయణ, రాజనర్సయ్య, రజినీకాంత్,రవి, రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి-2 ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్(ఇ&ఎం)



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 5 :** సింగరేణి సంస్థరామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గనిలో డైరెక్టర్(ఇ&ఎం) డి.సత్యనారాయణ రావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు ముందుగా వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం యంత్రాల వినియోగంతోపాటు,నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుం టున్న భద్రతా చర్యలు,రూపొందించిన ప్రణాళికల వివరాలను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని, ఉపరితల గనిలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో వారితో పాటు ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖర బాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ యం.వి.ఎన్.ఎ.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, అధికారులు పులి మహేందర్, తేజ, షబ్బిరుద్దీన్, తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**-భూసంబంధ అన్ని సమస్యలకు భూభారతిలో పరిష్కారం లభిస్తుంది**

**-ధరణితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు**

**-ఎల్లందల్ రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** భూసంబంధ సమస్యలున్న ప్రతిఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.కొత్తపల్లి మండలం ఎల్గందల్ లో జరిగిన రెవెన్యూ సదస్సుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సదస్సుకు హాజరైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆసమస్యలకు పరిష్కారం చూపాలనే భూభారతి తీసుకువచ్చిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకుని రసీదు తీసుకున్న వెంటనే అధికారులు విచారణ జరిపి పరిష్కారం చేస్తారని అన్నారు.గతంలోలాగా ఆఫీసుల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేదని అధికారులే మీవద్దకు వచ్చి విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి తహశీల్దార్ వెంకట లక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ సుమలత,ఆర్ఐలు రజనీ కుమార్,నదీం,సీనియర్ అసిస్టెంట్ సోనియా,కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ నాయక్,స్వామి గౌడ్,నిమ్మల అంజయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆరే.మల్లేశం,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 5 :** పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మల్లాపూర్ మండలంలోని రాఘవపేట, ముత్యం పేట, సిర్పూర్, నడికుడ, హుస్సేన్ నగర్ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇంటి కల అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం అన్నారు. గ్రామాలలో జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు 109 పత్రాలు పంపిణీ చేశారు. పేదవారు సైతం సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లల జలపతి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంతడపుల పుష్పలత, నర్సయ్య, నాయకులు నల్ల బాపురెడ్డి, నల్ల రాజన్న, సిరిపురం రవీందర్, సోమా నాగార్జున రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మరిపెల్లి మల్లయ్య, నత్తి రాము, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : ఎండి షాకీర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 05 :** మెట్ పల్లి పట్టణంలోని 12వ వార్డు వైఎస్ఆర్ అర్బన్ కాలనీలో గురువారం రోజున ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షల రూపాయల రుణ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి షాకీర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు రాజు, అనిత, శాంత, దివ్య, ఇబ్రహీం,రాజేందర్ వార్డ్ స్పెషల్ ఆఫీసర్ రాజుతో పాటు కమిటీ సభ్యులు పాల్గొని అర్హులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎండి షాకీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తరువాత అభివృద్ధి చెందుతుందని పది సంవత్సరాలలో కేసీఆర్ పాలనలో ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది పదిఏళ్లు అభివృద్ధికి నోచుకోనివి కాంగ్రెస్ సర్కార్లో అభివృద్ధి అవుతుందని మహిళలకు ఫ్రీ బస్సు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువకిరణాలు , రైతు రుణ మాఫీతో పాటు సీఎంఆర్వై , ఉద్యోగాలు, ఎలక్ట్రిసిటీ బస్సులు, కళ్యాణ్ లక్ష్మీ ,షాదీ ముబారక్, ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో అభివృద్ధి పనులను, పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అలాగే 12వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు రాని వారికి కచ్చితంగా అందరికీ వచ్చేలా చేస్తానని అలాగే లబ్ధిదారులం దరికీ డబ్బులు వచ్చేలా కృషి చేస్తానని వారు అన్నారు.


# సిఐటియులో చేరిన భవన నిర్మాణ కార్మికులు




**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 5 :**

కోరుట్ల పట్టణంలో 40 మంది భవన నిర్మాణ కార్మికులు గురువారం సిఐటియు చేరారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు వారికి కండువా కప్పి అహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో వంగురు రాములు మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల, మే 20న జరగవలసిన దేశవ్యాప్త కార్మిక, ప్రజా సమ్మెను జూలై 9 కి వాయిదా వేయడం జరిగిందని, మళ్లీ తిరిగి జూన్ మొదటి వారం నుండి దేశవ్యాప్త కార్మిక సమ్మె గురించి, బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల గురించి ముఖ్యంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ, జరుగుతున్న ఈ దేశవ్యాప్త కార్మిక సమ్మె గురించి అన్ని రకాల కార్మికుల లోకి క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ గట్టాలని, కార్మిక వర్గాన్ని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలో సి ఐ టి యు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా నాయకులు తిరుపతి నాయక్,ఎం.ఎ.చౌదరి, శ్యామ్,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 5 :** మెట్ పల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం వెంకటేశ్వర ఆలయంలో శ్రీ భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజన దంపతులు హాజరయ్యారు. పట్టణ గ్రామీణ ప్రజలు స్వామివారి కళ్యాణానికి హాజరై స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మహాజన్ నర్సింహులు, మహాజన్ శివకుమార్, మంచాల రవీందర్, కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 5 :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మెట్ పల్లి టియుడబ్ల్యుజె హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లక్కం మల్లేష్ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్ తరుపున ప్రతి ఒక్క సభ్యుని పోస్టాఫీస్లో ఇన్సూరెన్స్ చేయిస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరు కలిసి కట్టుగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు గోపి,విజయ్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## హనుమాన్ టెంపుల్ పునః నిర్మాణ కార్యక్రమం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 5 :** జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామ హనుమాన్ టెంపుల్ పునఃనిర్మాణ కార్యక్రమంలో భాగంగా గురువారం కెనాల్ నుండి టెంపుల్ వరకు శివలింగం, నంది, వినాయకుడు, నవగ్రహాలు స్వామివార్ల విగ్రహ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామివార్లకు మంగళ హరతులతో స్వామి వారికి ఆహ్వానం పలికారు. అనంతరం ఆలయంలో హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 5 :** ఒక మార్పు – అభివృద్ధికి మలుపు అని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు. గురువారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్ పల్లి పట్టణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆధ్వర్యంలో పట్టణంలోని చెరువు కట్ట పైన మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని చెరువు కట్టపై మొక్కలు నాటి ప్లాస్టిక్ పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన చేసి, జూటు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులు, కాలుష్యం, గ్లోబల్ వారిమింగ్ నుంచి భూమిని కాపాడేందుకు చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం ప్లాస్టిక్ వాడకం తగ్గించడమే సరైన మార్గమని, చిన్నచిన్న చర్యలతోనే పెద్ద మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని తెలిపారు మన భవిష్యత్తు కాదు ముందు తరాల భవిష్యత్తు కూడా మన చేతులే ఉందని తెలిపారు. అనంతరం మహిళలకు జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, సోమిడీ శివ, టీఎంసీ నరసయ్య, నిజాం, అశోక్, నరేష్, ఎస్ హెచ్ జి మెంబెర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ - ఇందుర్తి ప్రయాణీకులకు తొలగనున్న కష్టాలు

**-పూర్తయిన హుస్నాబాద్- ఇందుర్తి డబుల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు**
**-రేపు రోడ్డును ప్రారంభించనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**
**-బండి సంజయ్ కృషితో సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రహదారి విస్తరణ పనులు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** హుస్నాబాద్ - ఇందుర్తి వెళ్లే ప్రయాణీకులకు శుభవార్త. గుంతల మయమై మట్టికొట్టుకుపోయిన సింగిల్ లేన్ రోడ్డుపై ప్రయాణిస్తూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రయాణీకులు ఇకపై డబుల్ రోడ్డుపై హాయిగా ప్రయాణించే అవకాశం కలిగింది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల సంస్థ హుస్నాబాద్ - ఇందుర్తి సింగిల్ లేన్ మట్టిరోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించింది. మొత్తం రూ.24 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలకు 2022 డిసెంబర్‌లో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరైన విషయం తెలిసిందే. కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి(సీఆర్ఐఎఫ్) కింద నిధులు విడుదలయ్యాయి. 15 నెలల వ్యవధిలో ఈరోడ్డును నిర్మించాలని ఒప్పందం కుదిరింది. 2024 మార్చిలో డబుల్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.నిర్ణీత వ్యవధిలోపే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం విశేషం.హుస్నాబాద్- ఇందుర్తి డబుల్ రోడ్డు విస్తరణలో భాగంగా దాదాపు 12.05 కిలోమీటర్ల పొడువునా నిర్మాణ పనులను పూర్తి చేశారు.ఇందుర్తి నుండి నవాబుపేట, కొండాపురం, అరెపల్లి, పొట్లపల్లి గ్రామాల మీదుగా హుస్నాబాద్ వరకు ఈ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించారు. ఈ రహదారి విస్తరణలో భాగంగా 22 పైప్ కల్వర్టులను పునర్నించారు. రోడ్డు పక్కనున్న బావులకు రక్షణ గోడలను సైతం నిర్మించారు. నిర్మాణ పనులన్నీ పూర్తి చేసుకోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపు (శుక్రవారం) ఉదయం హుస్నాబాద్-ఇందుర్తి రోడ్డును ప్రారంభించనున్నారు. వ్యవసాయ భూముల నడుమ సాగే ఈ రోడ్డు ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడంలో రైతులకు ఎంతగానో మేలు చేయనుంది. దీంతోపాటు హుస్నాబాద్ నుండి ఇందుర్తి మధ్యనున్న గ్రామాల రవాణా వేగవంతం కావడంతోపాటు ఎంతగానో ప్రయోజనం చేకూరనుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మట్టికొట్టుకుపోయి గుంతలమైన హుస్నాబాద్-ఇందుర్తి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు క్రుషి క్రుషి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక క్రుతజతలు తెలియజేశారు.నిర్ణీత సమయంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ అధికారులకు, కాంట్రాక్ట్ సంస్థను స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# భూభారతితో భూ సమస్యలు పరిష్కారం

**-భూములపై రైతులకు పూర్తి హక్కు కల్పించేందుకే భూభారతి**
**-ఇందుర్తి రెవెన్యూ సదస్సులో 277దరఖాస్తులు**
**-రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్న తహసిల్దార్ ముద్దసాని రమేష్**



**చురకలు విలేఖరి చిగురుమామిడి జూన్ 05 :** భూ యజమానులు,రైతులు తమ భూమి రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉన్న, అర్హత ఉండి రెవిన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోయినా ఇతర భూ సమస్యలు ఉన్న అన్ని గ్రామాల్లో నిర్వహించే భూభారతి రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి తాహాశీల్దార్ ముద్దసాని రమేష్ కోరారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని,భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తుందని తాసిల్దార్ పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకున్న సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని తెలిపారు.ఇందుర్తి రెవెన్యూ పరిధిలోని గాగిరెడ్డిపల్లె, ఓగులాపూర్,గునుకులపల్లె గ్రామాల్లోని భూ సమస్యలు ఉన్న రైతుల నుండి మొదటి రోజు 277దరఖాస్తులను స్వీకరించినట్లు తహసిల్దార్ వివరించారు.రైతులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంతాల రామ్ రెడ్డి, వెన్నం రాజిరెడ్డిలు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో భూ యజమానుల సమయం లేకుండానే భూములను ఇతర పేర్ల మీద మార్చారని, దీంతో బాధిత రైతులు రెవెన్యూ కార్యాలయంలో చుట్టూ తిరుగుతూ మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ వ్యవస్థలో నాడు చేసిన తప్పులతో రైతులు ఇబ్బంది పడవద్దు అనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పక్కగా అమలు చేస్తుందని గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రైతుల వద్దకే వచ్చి రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని రైతులు ప్రజలు హర్షిస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఓగులాపూర్ గ్రామానికి చెందిన బండి పోచవ్వ,చింతగట్టు ఐలవ్వ, నరసయ్య, జెల్లా శివాజీ,జెల్ల భవానిలు చాలా సంవత్సరాలుగా తమ భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని రెవెన్యూ సదస్సు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ స్వరూప రాణి, ఆర్ఐలు అరుణ్ కుమార్,తారా దేవి,రెవిన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భూభారతిని సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 5 :** తమ భూముల్లో అవకతవకలు ఉంటే భూభారతిని సద్వినియోగం చేసుకోవాలి అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ ములకలపల్లి లో భూభారతి గ్రామసభను నిర్వహించారు. ఇందులో మొత్తం ఎనిమిది భూ సమస్యలపై దరఖాస్తులు అందినట్లు తహసిల్దార్ వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం భూభారతి ప్రవేశపెట్టిందని దానికి అనుగుణంగానే దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న భూముల సమస్యను భూభారతి ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గిదవార్ స్రవంతి సీనియర్ అసిస్టెంట్ సతీష్ ఏఎస్ఐ ఖలీల్ ఖాన్ జూనియర్ అసిస్టెంట్ గోస్కుల రజిత శ్రీనివాస్ రంజిత్




రాజేందర్ రికార్డర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కట్ట కుమార్ ధరణి ఆపరేటర్ ప్రదీప్ మీసేవ ఆపరేటర్ తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 5 :** భూసమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తోందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలంలోని రంగపేట, బీర్పూర్ మండలంలోని నర్సింహులపల్లె గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణను భూమి సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా చేసిన భూభారతి చట్టం-2025 మరియు భూభారతి నియమావళి- 2025 అమలు పరచుటకై జూన్ 3, 2025 వ తారీఖు నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకై ఆదేశాలు జారీ చేశారన్నారు. డివిజన్ లోని అన్నీ మండలాలలోని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుండి జూన్-20, 2025 వ తారీఖు వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులలో అధికారుల బృందాలు రెవెన్యూ గ్రామాల వారీగా సందర్శించి రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. కావున రైతులందరు భూ సమస్యల అర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు ఇవ్వాలన్నారు. జగిత్యాల జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 జరుగబోయే రెవెన్యూ సదస్సుల యొక్క షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి




**-ఫోన్‌కు దూరంగా పుస్తకాలకు దగ్గర ఉండాలి**
**-చదువు , క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత స్థానాలకు**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** ఆధునిక కాలంలో కంప్యూటర్ వినియోగం అత్యవసరమైందని.. విద్యార్థులు కంప్యూటర్ పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఫోటోషాప్ పై నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ముగిశాయి. గురువారం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఫోన్ కు దూరం ఉండి పుస్తకాలకు దగ్గర ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువు, క్రమశిక్షణను నమ్ముకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతామని.. దీంతో సమాజంలో గౌరవం వస్తుందన్నారు. ప్రతిరోజు కంప్యూటర్ పై ప్రాక్టీస్ చేయాలన్నారు. హెూంవర్క్ గా ఒక పేజీ టైప్ చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు.త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు కూడా కంప్యూటర్ పై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ వెంకట రాంబాబు, ప్రోగ్రాం ట్రైనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.